క్లుప్తంగా

పోలింగ్ బూత్ పరిశీలన



ఆబాద్‌వీధిలో పోలింగ్ బూత్ నుంచి బయటకు వస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం టౌన్: పట్టణంలోని ఆబాద్‌వీధిలో ఉన్న ఆనందయాని మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటింగ్ సరళిపై ఆరా తీశారు. పోలింగ్ సక్రమంగా జరుగుతుండడంతో ఆనందం వ్యక్తం చేశారు.

గతం కంటే ఎక్కువ మెజార్టీ

- బడ్డుకొండ అప్పలనాయుడు

డెంకాడ: గతం కంటే ఎక్కువ మెజార్టీతో గెలుస్తానని వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని మోపాడ పాఠశాలలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, సతీమణి పద్మావతితో కలిసి సోమవారం ఓటు వేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పోలింగ్‌లో మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటుహక్కు వినియోగించుకుంటున్నారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎక్కువ మంది ఓటింగ్‌కు వచ్చారని తెలిపారు.

ఓటుహక్కు వినియోగించుకున్న హిజ్రాలు



ఓటు వేశామని చెబుతున్న హిజ్రాలు

విజయనగరం టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా హిజ్రాలు తమ ఓటుహక్కును సోమవారం సద్వినియోగం చేసుకున్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ హిజ్రాస్ అసోసియేషన్ ప్రతినిధి కొండబాబు ఆధ్వర్యంలో హిజ్రాలు కంటోన్మెంట్ పురపాలక ఉన్నత పాఠశాలలో 88వ బూత్ నంబర్‌లో ఓటు వేశారు.

సత్యసాయి భక్తుల సేవాభావం

రాజాం: సత్యసాయి భక్తులు సేవాభావం చాటుకున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల పోలింగ్ కేంద్రాల సమీపంలో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి, ఓటర్లకు మజ్జిగ అందజేశారు. వేసవి నేపథ్యంలో ఓటర్ల దాహార్తి తీర్చేందుకు ఈ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

పోటెత్తారు..

- పోలింగ్ ప్రశాంతం
- రాత్రి 9 గంటల వరకూ పోలింగ్



సాయంత్రం 7 గంటల సమయంలో రీమాపేట పోలింగ్ స్టేషన్ వద్ద బారులు తీరిన ఓటర్లు



ఓటు వేసి వచ్చిన మేయర్ విజయలక్ష్మి దంపతులు



ఓటు వేసి వచ్చిన టీడీపీ అభ్యర్థిని పి. అదితి గజపతిరాజు కుటుంబ సభ్యులు



కోరుకొండ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలు



ఓటు వేసి వచ్చిన స్వతంత్ర అభ్యర్థిని మీసాల గీత



చెల్లూరులో వృద్ధుడిని తీసుకువస్తున్న సహాయకుడు



పోలింగ్ కేంద్రానికి వృద్ధుడిని తీసుకువస్తున్న కుటుంబ సభ్యులు

విజయనగరం/ విజయనగరం రూరల్: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. చెదురుముదురు సంఘటనలు మినహా విజయనగరం నియోజకవర్గ పరిధిలో ఓటర్లంతా తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా రాత్రి 9 వరకు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. మహిళా ఓటర్లు ఓటు వేసేందుకు ఉత్సాహం చూపడంతో క్యూలైన్లు రాత్రి వరకు నిండుగానే కనిపించాయి. అదేవిధంగా 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక రోగులు ఓటేసేందుకు ముందుకు రావడంతో సహాయకులు, అధికారులు వారికి సహకరించారు. అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నారు. విజయనగరం నియోజకవర్గంలో 2,57,205 మంది ఓటర్లు ఉండగా రాత్రి 8 గంటల సమయానికి నియోజకవర్గంలో 1,78,536 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారు. దీంతో ఓటింగ్ శాతం 69.41గా నమోదైంది. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లు ఇబ్బందులు పడకుండా అధికారులు షామియానా, కుర్చీలు, తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.

ఓటుహక్కు వినియోగించుకున్న అభ్యర్థులు

సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచిన పలువురు అభ్యర్థులు విజయనగరం జిల్లా కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నగరంలోని మహారాజా కళాశాలలో మంత్రి బొత్స సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి దంపతులు ఓటుహక్కును వినియోగించుకున్నారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి జొన్నగుడ్డి ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకోగా.. నగర మేయర్ వి.విజయలక్ష్మి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. టీడీపీ శాసనసభ అభ్యర్థిని పి.అదితి గజపతిరాజు, ఆమె తండ్రి, కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్‌గజపతిరాజు సెయింట్ మేరీస్ పాఠశాలలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర అభ్యర్థిని మీసాల గీత మంగళ వీధి, మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పోలింగ్ స్టేషన్‌లో టీడీపీ అభ్యర్థిని హల్‌చల్

విజయనగరం టీడీపీ అభ్యర్థిని పి.అదితి గజపతిరాజు కొత్తగ్రహారం పోలింగ్ స్టేషన్ (103)లో సోమవారం మధ్యాహ్నం హల్‌చల్ చేయడంతో పోలింగ్ సిబ్బంది నివ్వెరపోయారు. ఎన్నికల అధికారుల అనుమతి లేకుండా నేరుగా పోలింగ్ కేంద్రానికి విచ్చేసి వైఎస్సార్‌సీపీ ఏజెంట్లపై దురుసుగా ప్రవర్తించారు. తమకు అనుకూలంగా వ్యవహరించలేదనే అక్కసుతో వారిపై చిందులు వేసి, రాద్ధాంతం చేశారు. ఇదే విషయంపై సదరు పోలింగ్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు సమాచారం.

భోగాపురంలో..

భోగాపురం: మండలం వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. పలు పోలింగ్ కేంద్రాల్లో నడవలేని వృద్ధులను కుటుంబ సభ్యులు పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చి ఓటు వేయించారు. ముఖ్యంగా యువత ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు.



భోగాపురం: సవరవిల్లి పోలింగ్ కేంద్రం వద్ద క్యూలైన్‌లో ఓటర్లు



భోగాపురం: పోలింగ్ కేంద్రానికి వృద్ధురాలిని తీసుకువస్తున్న యువకులు

నెల్లిమర్లలో ప్రశాంతం



కొండవెలగాడలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

- పేరాపురం, ఎ రాయివలసలో ఈవీఎంలు మొరాయించడంతో ఆలస్యంగా పోలింగ్
- పతివాడ బర్రిపేట, తిప్పలవలస, చల్లవానితోట గ్రామాలలో స్వల్ప ఉద్రిక్తతలు



పూసపాటిరేగలో 92వ పోలింగ్ బూత్ వద్ద ఓటర్ల రద్దీ



బూరాడపేటలో ఓటు వేసేందుకు వెళ్తున్న అంధురాలు



93 వ బూత్ వద్ద క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు

పూసపాటిరేగ : నెల్లిమర్ల నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలో 2,13,551 మంది ఓటర్లకు గాను 248 పోలింగ్ కేంద్రాలలో ఉదయం ఏడు గంటల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం 9 గంటలకు 8.1 శాతం.. 12 గంటల వరకు 27 శాతం.. ఒంటి గంటకు 38 శాతం.. 3 గంటలకు 53 శాతం.. 4 గంటలకు 58 శాతం.. 5 గంటలకు 62 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండల కేంద్రంలోని 95వ బూత్‌లో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. పతివాడ బర్రిపేటలో ఇరుపార్టీల ఏజెంట్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పేరాపురం, తాళ్లపేట, ఎ. రాయివలస గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించడంతో అధికారులు కొత్తవి అమర్చారు. దీంతో పోలింగ్ అరగంట ఆలస్యంగా మొదలైంది. డెంకాడ మండలం మోపాడలో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, భోగాపురం మండలం దిబ్బలపాలెంలో జనసేన అభ్యర్థి లోకం నాగమాధవి ఓటుహక్కు వినియోగించుకున్నారు.

బారులుతీరిన ఓటర్లు

నెల్లిమర్ల రూరల్: నెల్లిమర్ల నగర పంచాయతీతో పాటు గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 6 గంటల నుంచే ఓటు వేసేందుకు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. దాదాపు అన్ని గ్రామాల్లోనూ ఈవీఎంలు నెమ్మదిగా పనిచేయడంతో ఓటింగ్‌కు ఎక్కువ సమయం పట్టింది. సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదు. కొండవెలగాడ పోలింగ్ కేంద్రంలో జనసేన అభ్యరఇథ లోకం నాగమాధవి సుమారు 15 మంది కార్యకర్తలతో కలిసి పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రశ్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య వివాదం చోటుచేసుకుంది. పోలీసులు ఇరువర్గాలను సర్ది చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది.



ఒమ్మిలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ అంబళ్ల సుధారాణి

తమ్మాపురంలో ఉద్యోగి అత్యుత్సాహం..

తమ్మాపురంలో బూత్ నంబర్ 52లో ఎన్నికల విధులకు వచ్చిన ఓ ప్రభుత్వ ఉద్యోగి అత్యుత్సాహం ప్రదర్శించాడు. ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధులను తీసుకువెళ్లి తానే గుర్తులు చెబుతూ ఓటు వేయించాడని వైఎస్సార్‌సీపీ బూత్ ఏజెంట్లు, స్థానిక నాయకులు, ఓటర్లు ఆరోపించారు. పలుమార్లు చెప్పినా వినకపోవడంతో కలెక్టర్ నాగలక్ష్మితో పాటు ఆర్వో నాగరాజుకు ఫోన్‌లో సమాచారం అందించారు.

మొయిదలో ఓటు వేసిన ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స

మండలంలోని మొయిద విజయరామపురం గ్రామంలో ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పలు గ్రామాల్లో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఒమ్మి గ్రామంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, కొండవెలగాడలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాశినాయుడు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అందంగా.. ఆకర్షించేలా..



నాడు : మూడు లాంతర్లు



నేడు : అభివృద్ధి చెందాక మూడు లాంతర్లు



నాడు : గంటస్తంభం



నేడు : విద్యుత్ వెలుగులతో గంటస్తంభం

విజయనగరం పట్టణం అభివృద్ధికి చిరునామాగా నిలుస్తోంది. ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన జిల్లా కేంద్రం వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి వైపు పరుగులు తీసింది. మూడులాంతర్లు, గంటస్తంభం, సంగీత కళాశాల, ప్రధాన రహదారులను అభివృద్ధి చేయడంతో కొత్తరూపు సంతరించుకున్నాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం



నాడు : వెలవెలబోతున్న సంగీత కళాశాల



నాడు : కళావిహీనంగా మయూరి కూడలి



నాడు : మయూరి కూడలి ప్రాంతం



నేడు : కళకళలాడుతున్న సంగీత కళాశాల



నేడు : కళకళలాడుతున్న మయూరి కూడలి



నేడు : టీ కప్పుతో ఆకర్షణీయంగా మయూరి కూడలి ప్రాంతం

రేగిడిలో భారీ వర్షం



రేగిడిలో కురుస్తున్న వర్షం

రేగిడి: మండలంలో సోమవారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా మేఘావృతమై చిరుగాలులతో కూడిన వర్షం కురిసింది. వేసవి ఎండల కారణంగా తీవ్రమైన ఉక్కపోతతో సతమతమైన ప్రజలకు ఈ వర్షం కాస్త ఉపశమనాన్ని ఇచ్చింది.

ఓటు వినియోగించుకున్న 104 ఏళ్ల వృద్ధురాలు



ఓటుహక్కు వినియోగించుకున్న గున్నరాజమ్మ

రాజాం సిటీ: పట్టణ పరిధిలోని బుక్కా వీధికి చెందిన 104 ఏళ్ల మండా గున్నరాజమ్మ అనే వృద్ధురాలు తన ఓటుహక్కును వినియోగించుకుంది. సార్వత్రిక ఎన్నికలు పురస్కరించుకుని, స్థానిక సారధి బాలికల పాఠశాలలోని పోలింగ్ బూత్‌కు కుటుంబీకుల సహాయంతో సోమవారం వెళ్లిన ఆమె నేను సైతం అంటూ ఓటు వేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కనబరిచారు. ఓటు ఉన్నా ఓటు వేసేందుకు ముందుకురాని ఎంతోమందికి ఆమె ఆదర్శంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఎన్నికల పీఓ అత్యుత్సాహం



అంబఖండిలో పీఓ జానకీరావును నిలదీస్తున్న ఓటర్లు

రేగిడి: మండలంలోని అంబఖండి పోలింగ్ కేంద్రం వద్ద 95వ నంబర్ పోలింగ్ బూత్ వద్ద ఎన్నికల పీఓ జానకీరావు అత్యుత్సాహం ప్రదర్శించి, విమర్శల పాలయ్యారు. ఓటింగ్ వేసేందుకు వచ్చిన ఓటర్లకు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన ఒత్తిడి చేయడం చూసిన కొంతమంది ఓటర్లు ఆగ్రహించి, నిరసన తెలిపారు. పీవోను ఎన్నికల విధుల నుంచి తప్పించేంత వరకు తాము ఓటు వేయమని ఎన్నికల అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడ స్వల్ప వివాదం చోటుచేసుకుంది. పీవో దురుసుగా ప్రవర్తించి, ఓటర్లపై విరుచుకుపడగా, పీవోపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఓటర్లు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి, వివాదాన్ని సద్దుమణిగించారు. ఓటర్ల వద్ద నుంచి ఫిర్యాదు తీసుకున్న తహసీల్దార్ ఘటనపై ఆరాతీశారు. పీవోను అక్కడి విధుల నుంచి తప్పించి, కొత్త పీవోను ఏర్పాటు చేశారు.